
# కుంభదాసి
## 'లల్లాదేవి'



(స్త్రీ పురుషుల శృంగార యంత్రయోగంలో పరాకు సహజం. అర్థించుకోవటం ఆడదాని వంతు. కాగా అనునయించటం మగవాడి బాధ్యత!

తనువు అర్థించిన ఆడపిల్లని దండించటం తగదు అని చెప్పాడు వాత్స్యాయనుడు – లల్లాదేవి)

ఆమె అత్యంత సుకుమారి!

విచ్చిన దానిమ్మ పూరేకు. వంశపారంపర్యంగా గణిక! పేరు చిత్రసేన!

వసంత వనంలో ఒంటరిగా విహరిస్తోంది!

అది చోళులకు రాజధాని రంగపట్నం!

అప్పుడే కావిరంగు చీరకట్టింది సాయంత్ర సంధ్య! లోకబాంధవుడు కృంగిపోయినాడు!

సంజ చీకటులు అలముకుంటున్నాయి.


కలువలరాజు ఇంకా కనుపించలేదు.

చెలులందరికి సెలవు ఇచ్చి పంపివేసింది. మేలి ముసుగు తొలగించి చలువరాతి అరుగుల మీద వుంచింది!

కోయిలలు కుహూమని కవ్విస్తున్నాయి.

వసంత వనంలో పూవుల పొదరిళ్ల మీదుగా తేలివచ్చిన గాలి పరిమళాలు వెదజల్లుతోంది.

చైత్రపూర్ణిమకు వసంతోత్సవాలు జరుగుతున్నాయి. పట్నమంతా కోలాహలంగా వుంది. ఈసారి జనం కోలాహలంగా విరుచుకుపడ్డారు. అన్ని వీధులలో సరిక్రొత్తగా అంగళ్ళు తెరిచారు. చోళమహారాజు ఏనుగు హౌదా కట్టించి దానిమీద ఎక్కి కూర్చుని నగరమంతా తిరిగి చూచారు. కాముని పున్నమి పండుగలో పాల్గొన్న ప్రజలందరికి శుభాకాంక్షలు తెలు పుతూ దోసిళ్ళతో కర్పూర కరండాలు వెద జల్లాడు.అందుకోసం కాశ్మీరం నించి కర్పూరమూ, కుంకుమ పూవు ప్రత్యేకంగా తెప్పించారట! ఎంతో వైభోగంగా జరిగినాయి వేడుకలు!




వాటిలో ఒక ప్రత్యేకమయిన ఆకర్షణ చిత్రసేన! దక్షిణాపథంలోని వారకాంతలందరికి ఆమె నాయిక! ఆదర్శ ప్రాయురాలయిన కుంభదాసి! చిత్రసేన పేరు చెబితే విటులు పరవశిస్తారు. ఒక్కసారి అయినా ఆమె అపాంగాల అదృష్టాన్ని దక్కించుకోవాలని వీధులలో పడికాపులు కాస్తారు. అయితే ఈ పర్యాయం వసంత పున్నమికి కాముని పండుగలో మరింత ఉత్సాహం తీసుకు రావాలని ముచ్చటపడి పోయినాడు చోళుడు!

రంగపట్నం వేడుకలలో పాల్గొనాలని వచ్చిన రసజ్ఞులందరికి కర్పూరం, కుంకుమ పంచి యిస్తూ తాను ఊరేగింపుగా వెడతాడు!

ఆ సమయంలో రాజ వైభోగంగా తమ వెంట సమస్త పరివారము బయ లుదేరాలని ఆదేశించాడు! రాచనగరు నించి అన్ని రంగాల ప్రముఖులతో పెద్దపటాలం బయలుదేరింది!

ముందుగా వీర సైనికులు నడుస్తున్నారు.

వారి వెనుక యవనదేశపు అశ్వికదళం!

ఆ వెనుక విజయనగరం నించి వచ్చిన గజబలం మధ్యలో ఏనుగు మీద హౌడా కట్టించి ఎక్కి కూర్చున్నాడు రాజు. రాజుని అనుసరించి వీరవిద్య లవారు కత్తిసాములు, కర్రసాములు ప్రదర్శిస్తున్నారు.

మింటికి ఎగిసే వింటి బాణీలతో విలువిద్యలు ప్రదర్శిస్తూ వస్తున్నారు. వరుసలో తరువాయి ముణుకులు మృదంగాలు, ఝంజలు, రుద్రవీణలు, కాహళలు, భేరులు మ్రోగిస్తూ.వాయిద్య కారులు వస్తున్నారు.

చివరగా వస్తున్నవారు నట్టువరాణులు!

రంగు రంగుల దుస్తులు ధరించారు. రకరకాల ఆభరణాలు పెట్టుకు న్నారు. పాపిటసరాలు, ప్రక్కనొక్కులు, పాంజేబులు, వొంకీలు, ఒడ్డాణాలు, నాగపడగలు, జుంకీలు, జేబుసరాలు మొదలయినవి అన్నీ ధరించారు. వారి ఒయారపు కదలికలకి అనుగుణంగా ఆభరణాలు జిగేల్‌మంటున్నాయి.

రాపిళ్ళువారి ఘలఘలమంటున్నాయి

పసందయిన పాటలతో నాట్యరాణులు రసజ్ఞులను గుమ్మెత్తిస్తున్నారు. వారందరికీ నాయకురాలు చిత్రసేన!

ఆమె దక్షిణాపథంలో విటులందరికి వెన్నెల జల్లు! అటువంటి తరళా క్షిని అందుకోవటం మహారాజులు వజ్రాల విదేశీ వ్యాపారాలు చేసేవారికే కలలోని వార్త! అలాంటిది సామాన్యులకు ఎక్కడ?

అందుకోలేకపోయినా ఆమెను ఒక్కసారి అయినా కంటిపండుగగా చూడాలని యువకుల ఉబలాటం! రాజు ధర్మమా అని కాముని పున్న మికి కదలివచ్చిన వారకాంతామణులకు నాయకత్వం వహించటం ఆమె వంతుగా అయింది.

చిత్రసేన వచ్చిందనగానే విటసమూహాలు రాజుని కూడ వదిలేసి ఆమెను చూడడం మొదలుపెట్టారు. రాజు వెదచల్లే కుంకుమ, కర్పూర కరండాల కోసం జనసముద్రం పోటెత్తి పరుగులు తీస్తోంది.

కాని వారికి మాత్రం కర్పూరం కుంకుమ వచ్చి మీద పడినా తెలుసుకునే పరిస్థితి లేదు.

మొత్తం పటాలం అంతటిలోకి నిలిచిపోయిన మెరుపుతీగలా వున్న చిత్ర సేన అందాల మీద కళ్ళు అతికించేశారు.

ఆమె అందంగా కూర్చిన మల్లెచెండులా వుంది.

అష్టపదులకు అనుకూలంగా అభినయం ప్రదర్శించుతూ వుంటే జనం మత్తిల్లిపోయారు. కదులుతున్న మెరుపుతీగలా కన్నులు మిరుమిట్లు గొలి పింది.

ఆకాశ గామిని అయిన అప్సరోభామినిలా అనిపించింది వారికి! ఆంగిక మయిన అభినయానికి అనుగుణంగా కదులుతున్న కపోలాలు వారి మీద మోహం అనే చీకటిని క్రమ్మించినాయి!

పాటలకు అనుగుణంగా తన పటాలం అయిన వారకాంతల కదలికల్ని ఆమె నిర్దేశిస్తోంది. నియంత్రిస్తోంది! ప్రధాన వీథిలో ఊరేగింపు వెడుతూ వుండగా వీధులు పట్టకుండా హోరెత్తి వున్న జనసముద్రంవైపు ఒకసారి కన్ను మలిపి క్రీగంట చూచిందామె!

రాజుని వీరవిద్యలవారిని వాద్యకారులను వదిలేసి జనం వారకాంతలను చుట్టుముట్టారు.

వారి కదలికలకు అనుగుణంగా తాళం వేస్తూ అభినయాలు చేస్తూ హుషా రెక్కిపోయి వున్నారు.

చిత్రసేన చూపులు ఒకచోటున నిలిచాయి!

ఆలయం మెట్లమీద అధికారులు కొందరు తమ దర్పాన్ని ప్రదర్శిస్తూ నిలబడి వున్నారు.

వారి మధ్యలో ఒక ఆకారం ఆమెను ఆకర్షించింది!

అతడు నిలువెత్త మనిషి! వృక్షకాండంలాంటి ఆకారం! వృషభ నేత్రాల వంటి కన్నులు విశాలంగా! లలా టం మీద నిలువునా శ్రీచూర్ణరేఖ మండు తున్న అగ్నిశిఖలాగ వుంది. బలిష్ఠమయిన బాహువులు కండరాలు తిరిగి వున్నాయి. విశాలమయిన వక్షస్సు! మెడమీద చెందు బలిసిన కోడె గిత్తలా మూపురం! చేతులు చెట్టు కొమ్మల్లాగే దృఢంగా వున్నాయి. కంటి చూపులు అతని శరీర కాంతులతో కలబోసింది. మరింక చూపులు మరల్చుకోలేకపో యింది చిత్రసేన! కాముని పున్నమి పగలంతా అలాగే అతని ఆలోచనలతో గడచిపోయింది. సాయంత్రం అవుతూ వుండగా విలాస వంతమైన తన భవంతికి చేరుకుంది.

తనకు దక్షిణాపథంలో సుప్రసిద్ధులయిన విలాసవంతులయిన విటులకు ఆంతరంగిక రాయబారాలు నడిపించే దూతికను పిలిపించింది.

వారు భవనంపైన సోరణగండ్లలో కూర్చున్నారు.

"అమ్మా! ఈ రోజు కాముని పున్నమి! విలాస కాంతలకు కనకవర్షం

కురిసే శుభదినం. అలా పరధ్యానంగా వున్నారు ఎందుకని-?" అని ప్రశ్నించింది దూతిక!

"పరధ్యానం కాదే ఇది. ప్రేమధ్యాస!"

"అయ్యో తల్లి! ఈ రోజు మాత్రం అలాంటి పోకడలు పెట్టుకోకండి! మళయాళ దేశం నించి చేర రాజు వర్తమానంతో పాటు కానుకలు పంపించారు.

కాముని పండుగని వారు మీతోనే పంచుకోవాలట! మరో వైపు ఉభయ కావేరుల పవిత్ర భూమి శ్రీరంగం నించి ఒక ప్రభువు విచ్చేసి విడిది చేశారు మీ కోసమే!

రేవుపట్నం నాగపట్నం నించి విదేశాలతో వజ్రాల వ్యాపారం కొనసాగించే మరో ధనికుడు మీ ఎత్తు వజ్రాలు రాసి పోస్తానని రాజుల మీద పోటీపడి మంకుపట్టు పట్టుకు కూర్చున్నాడు. సాధారణ వారకాంతలు సైతం కాలు కదిపే తీరికలేని ఈ కాముని పున్నమినాడా మీరు ఎవరినో ప్రేమించటం? తగదమ్మా! తగదు. తగదు" అంది దూతిక.

"పరిస్థితులకు తల వంచితే అది ప్రేమ కాదే పిచ్చిదానా? ఈ రాజులు రంగప్పలు ఎప్పుడూ వుండేవారే!

వారితో విసిగిపోయాను.

నాకు తక్షణమే అతని విలాసం తెచ్చి అందించాలి నువ్వు" దృఢమయిన నిర్ణయం ధ్వనించే స్వరంతో ఆదేశించింది.

"అలాగేనమ్మా!" ఉస్సురంటూ వెళ్ళిపోయింది దూతిక! ఈ రోజు రాజుల దగ్గర పెద్ద పెద్ద బహుమతులు దొరుకుతాయని పెట్టుకున్న ఆశలు అడుగంటాయి.

"ఎవరో అతడు?" అంతరంగిక చెలికత్తెలతో వివరాలు మాటాడి పట్టణంలోకి వెళ్ళిపోయి అంత ప్రొద్దు వుండగానే తిరిగి వచ్చింది.

ఎంతో ఆశతో ఎదురుచూస్తోంది చిత్రసేన!

"అమ్మా! అతడు వీరుడు, శూరుడు, ధీరుడు, సైనికుడు. కాని చేతిలో చిల్లిగవ్వలేనివాడు! ఎన్నో యుద్ధాలు చేయగా మిగిలిన గాయాలే అతని ఆస్తి!

ఈ వీధి చివర పాకలో వుండే రంగసాని కూతురు కూడా అతన్ని ఈ రోజు మాత్రం అనుమతించదు. ఎందుకంటే అతడు గుడ్డిగవ్వయినా చెల్లించలేడు" అని చెప్పింది.

"మనసు అర్పించుకున్న తరువాత మన సంపదలు అన్నీ అతనివి కావా వెర్రిదానా! వెళ్ళు!

వెంటనే వెళ్ళి మన కోశాగారంలో కావలసినంత ధనం తీసుకో! అతని పుంభావ రూపానికి అనువయిన అలంకరణలు అన్నీ దగ్గరుండి నువ్వే అలంకరించు.

రాజవస్త్రాలు మధుర ఆహారము యిచ్చి మన వసంతవనంలోకి తీసుకురా! అక్కడ ఎదురు చూస్తూ వుంటాను.

ఆలస్యం చేయకుసుమా!" అని హెచ్చరించి మరీ పంపించింది. దూతిక వెళ్ళిపోయింది.


తాను వచ్చి వసంత వనంలో అందమయిన పూల పొదరిళ్ళ మధ్య కూర్చుంది. చలువరాయి పరిచిన అరుగుకూడా వేడిగా అనిపిస్తోందిప్పుడు.

వెన్నెల రాజు పొడిచాడు. పైకి వచ్చాడు పదహారు కళలతో! కిరణాలతో మల్లె చెండులాంటి ఆమె అందాలను కౌగలించుకున్నాడు. ఆమె చూపులు ఉద్యానవన ద్వారం మీదే!

అయినా వారు రాలేదు. అభిసారిక అయి నిట్టూర్చింది చిత్రసేన! అసహనంగా లేచి వచ్చి జలాశయం మెట్ల మీద కూర్చుంది! పాలరాయి మెట్లతో వికసించిన కలువలతో అందంగా వెన్నెల కాంతి నింపుకుని వెలిగిపోతోంది జలాశయం.

చంద్రుడు నీటిలో దర్శన మిచ్చాడు!

# ఒకానొక మధ్యాహ్నం పూట



చెట్టుకింద
గోడమీద నీడల్లో గాలి కదులుతుంది
వేప కనుగుడ్డుమీద పొర కదిలినట్టు
గాలి చేతుల్లో ఎండ కదులుతుంది
వెల్తుర్నీ, నీడనీ కూడా, గాలి అలా
హాయిగా మెల్లగా ఉయ్యాలలూపుతుంది
నేలమీంచి-గోడమీదకి, గోడమీంచి నేలమీదకి-
తెరిచిన వాకిలి, ఎదురుగ్గా వేపచెట్టు
ఎదురింటి మీంచి వేలాడుతూ లలితంగా కదులుతున్న క్రీపర్స్-
ఆ పైన ఆకాశమో, సముద్రమో తెలియదు

దృశ్యంలోని జీవం దృశ్యంలోనే వుంది-
ఎప్పటికీ చనిపోని మన దృష్టికోణంలో వుంది,
విషాద సన్నివేశానికి ప్రతీకగా ఒక మనిషి.
అతడెక్కడున్నా ఎల్లప్పుడూ ఒక ప్రతీకే;
గాలి, అసంఖ్యాకంగా తీగలున్న ఒక గొప్ప వాద్య పరికరం
బహుశ లోలోపలి ఆలోచనలకి కూడా
అనంతంగా అది సంచలించిపోతుందనుకుంటూ-
ఒక శూన్య మనఃస్థితో, చిక్కుపడ్డ దారపుండో
వంటిచుట్టూ, ఇంటిచుట్టూ చుట్టుకున్న ముళ్ళకంచో-

శరీరమొక శిథిల నగరమన్న ఊహ - ఒక జలగ
ఎదురుగ్గా ఆకులమీద
ఆడుకుంటున్న పిల్లలెవరు, తల్లులెవరు?
వాళ్ళందర్నీ పెనవేసుకు కదులుతున్న దేవతామూర్తులెవరు?

ఒకానొక మధ్యాహ్నంపూట, బయటంతా
తేలిగ్గా, పల్చగా పగలు పర్చుకున్నవేళ
ఒక అమేయమైన ఆనందంతో ఆకుల్లో పిట్టలు పాడుకుంటున్నవేళ
దణ్ణెం మీద గుడ్డలకి కూడా దేహాలొచ్చి పరవశించి పోతున్నవేళ

ఒక నరకాంతరస్థితి
బతికిన దేహంలో ఒక అనుభవ మృత్యువు
పచ్చి మట్టితో మనిషిని చేసినట్టు
బెతికలు, బెతికలుగా దేహాన్నుంచి దేహంరాలటం-
ఏడీ,ఇక్కడున్న మనిషేడీ
ఒక శిశిరాంతర్భాగ అంధకార యుగంలోకి ఇగంలోకి అంతర్ధానమయ్యాడా

బతుకుపాటలో అంతిమ చరణం
పాడుకుంటూ లోకంలోకి నిష్క్రమించాడా?
ఒక అసంబద్ధ అధివాస్తవిక పద్యపాదంలా పడివున్న మనిషి అదృశ్యం
అదృశ్యం కాదేమో; బహుశ పునర్జన్మేమో-
వివరించటానికే ముందిక్కడ
అంతా ఒక త్రుటిలో జరిగిన ప్రమాదం

ఇంకా చెట్టుకింద
ఎండా నీడా పాముల్లా పెనుగులాడుతున్నాయి
ఎక్కడ్నుంచో ఒక సీతాకోక చిలుక వచ్చి నా ముఖం మీద వాలింది.

— శివారెడ్డి

ముందుకు వంగి చందమామతో పాటు తన ముఖబింబాన్ని చూచుకుంది.

ఉస్సురని విరహపు వేడి నిట్టూర్పు విడిచింది.

అలాగే నీటి ఒడ్డున చలువరాయి మెట్టుమీద మేను వాల్చింది. మల్లెపూల బంతుల్లాంటి వక్షోజాలు వాడివత్తలవుతున్నాయి!

తెల్ల తెల్లగా తేలిపోతున్న పీచు మబ్బుల మధ్య చంద్రుడు మరింతగా అందగాడై విరహాన్ని రేపుతున్నాడు. కవ్వించుతున్నాడు. భారంగా రెప్పలు మూసుకుంది.

ఎండుటాకులు పాదాల క్రింద నలుగుతున్న చప్పుడుని ఆమె గమనించ లేదు. వియోగంలో అంతర్ముఖి అయింది.

"అమ్మగారూ! అమ్మగారూ! ఆయన వచ్చేశారు" అని గడగడ అప్పగించేసి వచ్చినంత వేగిరంగానే వెళ్ళిపోయింది దూతిక!

చివ్వున లేచి నిలబడింది చిత్రసేన!

అతడు చేతులతో చెట్టుకొమ్మలని పట్టి నిలిచేడు! చిరునవ్వు నవ్వేడు! కళ్ళలో వింత వింత వెలుగు!

"వసంత పున్నమినాడే వలపు రాయబారం పంపించావు! వనదేవత ఈ దీనుణ్ణి కరుణించిన కారణం ఏమిటో?" అన్నాడు.

ఎన్నడూ లేని విధంగా ఆమె మనసు లోలోపల సిగ్గు పాటమరించింది. కాంక్షాపూర్ణమయిన కన్నులతో చెట్టు కొమ్మల క్రింద కాండంలా వున్న అతని ఆకారాన్ని తనివి తీరా చూచిందామె!

తాను పంపిన పట్టు వస్త్రాలు ధరించాడు. ఆభరణాలను అలంకరించు కున్నాడు! స్త్రీలు మగవారికి ప్రేమ సంకేతంగా పంపించే కస్తూరి నింపిన తాంబూలం సేవించాడు.

పెదవులు కాంక్షాపూర్ణంగా ఎర్రపడి కన్పించుతున్నాయి.

చెందు బలిసిన కోడెగిత్తలాంటి మూపురంతో ఎద్దుకన్నుల వంటి కాటుక కన్నుల నిండా కోరికలు నింపుకుని ఆమె దగ్గరగా వచ్చాడు. చేయి పట్టి పాదరింటిలో పొంచి వున్న చలువరాయి అరుగు మీదికి ఆమెను నడిపించాడు!

చేయి తాకగానే విద్యుత్తు ప్రవహించినట్లు ఉలికిపడింది చిత్రసేన!

"అడగనిదే వరాలిచ్చి కొండంత కోర్కె రగిలించిన ఓ దేవతా! ఈనాడు ఈ నిరుపేదను స్మరించావు. ఏమి వింత ఇది?" అన్నాడు.

చంద్రశిలావేదిక మీద అతని ఒడిలో తలదూర్చి అంతసేపుగా అనుభవించిన వియోగాన్ని చల్లార్చుకుంది.

"ఆడమనసు పిచ్చిది! ప్రియతమా! కోవెల మెట్ల మీద గండుమీరిన కోడె గిత్తలా నీవు నిలిచి వుంటే చూచేందుకు నాకున్న రెండు కన్నులు చాలలేదోయీ!

ఈ దక్షిణాపథంలో రాజులు, రత్నవ్యాపారులు నా కాలి అందెల చిరుస వ్వడుల కోసం తపస్సు చేస్తారు.

కాని నిన్ను చూచిన మరుక్షణాన వారిచ్చే వైభోగమంతా వెన్నెల లేని యామినిలా విలువలేనిది అనిపించింది!

అడగకుండా వరాలిచ్చిన వాడు దేవుడు.

అతడు ప్రాణులన్నింటికి సమంగా తను మనఃప్రాణాలను ఇచ్చాడు! పేద గొప్ప భేదాలు పిచ్చి వాళ్ళ స్వర్గం! వాళ్ళందరిని నరకానికి పోనివ్వు!

శరీరాన్ని ఆనంద పారవశ్యంలో ముంచెత్తాలి.

మనసుని కోరికలతో రగిలించుకోవాలి!

ప్రాణాలను ఆహ్లాదపరచాలి. అదే జీవితానికి నిజమయిన అర్థం! ప్రాణ ప్రియా!

చెట్టు కొమ్మల వంటి నీ చేతులతో ఆహ్లాదించని ఈ అందాలు అర్థర హితం అనిపించాయి. కొండ చరియలాంటి నీ గుండెల మీద పూల చెండ్లు గురిపెట్టి కొట్టాలనిపించింది.

ఇంక మాటలతో అమూల్యమయిన క్షణాలను వృధా కానివ్వకు. వెన్నెల

## మాజీ మనుషులు

చావు అర్ధాకలితో పహారా కాస్తున్న వీధుల మధ్య మనిషి నిలువెత్తు బొమ్మల దహనం. రాక్షసులు నిశ్శబ్దంగా నవ్వుకుంటారు.

మనిషికైతే ఆరే అడుగులు. దేవుడికేమో ఎకరాలెకరాలే. నీకూ నాకూ జోపడ్‌పట్టి. రాముడికైతే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి. వ్యూహాల ఊహలలో సమాధుల మధ్య కూడా లెక్కలే.

నా దేశం ఇప్పుడు రామకోటి రాస్తోంది. నేనింకా ఎలిజీలే రాస్తున్నందుకు నన్ను క్షమించండి. ప్రాయశ్చిత్తంగా పేరు మార్చుకోవాలి. ఎవరో ఒకరు ఓ కత్తి పోటివ్వకపోరు.

మహాన్ దేశంలో మనుషులు ఒకరి కళ్ళలో ఒకరు చరిత్రను దేవులాడుకుంటున్నారు. త్రేతాయుగంలో మరిచిపోయిన ఓనమాలను ధరవిలో దిద్దుకుంటున్నారు.

అందరూ మరణించిన తరువాత బతికుండాలంటే నగ్నంగానే తిరగాలి. మూగ గొంతుకను శవం దేహంలో దాచేయాలి. తీరికతో తలమునకలైన తాతముత్తాతలు ఘనసుల మీద మనుషులతోనే చెక్కిన తప్పులను బట్టీయం పడుతున్నారు.

జౌరే రక్తపు ధార కింద కత్తి సిగ్గుతో దాంకుంటుంది. మాజీ మనుషులు గంతలు విప్పుకుని దండాకోర్ పాట పాడుతుంటారు అష్టోత్తరం భాషలో.

రహస్యాంగాలే చావు బతుకుల మధ్య రాజముద్రికలైనందుకు....అందరూ రండి.... దేవుడికి మతం మార్పిడి చేద్దాం.



— ప్రసేన్

మనల్ని క్షమించదు" అన్నదామె.

ఆ మాటలకు అతడు వివశుడై పోయాడు.

పూల చెండుల్లా వున్న ఆమె వక్షోజాలు అతని బుజాలను తాకి బుసలు కొట్టించినాయి. వేడి వేడి ఊర్పులు అతని చెంపల మీద కోరికలు మండించాయి.

"నీవు కామకళాశాస్త్రంలో దక్షిణాదిన పండితురాలవు అని చెప్పకుంటారు. నీతో పోటీపడిన కామకళాకోవిదులు దాసోహమన్నారని కథలు చెప్తకుంటారు.

నన్ను ఓడించాలనే కదా ఈ వేగిరపాటు?" అన్నాడు అతడు ఆమె శిరసున పెదవులు తాకిస్తూ!

చిత్రసేన కిలకిల నవ్వింది!

"అవునోయీ! నేను కామశాస్త్రంలో పండితులను ఓడించాను. కాని ఆడదాన్ని కదా!? ప్రేమించిన వాని చేతిలో ఓడిపోవాలని కోరుకుంటాను!"

"నిన్ను ఓడించగలిగితే అది నా సుకృతమే! కత్తిపట్టి కదన రంగంలో శత్రుమూకలను చెండాడి వీరుడనిపించుకున్నవాడను. వీరపూజలు అందుకున్నవాడను.

ఇంత కాలం యుద్ధకార్యాలే ప్రపంచంగా జీవించిన బ్రహ్మచారిని. కాంతామణుల కవ్వింతలకు బదులు చెప్పి ఎరుగను!

దక్షిణాపథంలో పురుష పుంగవులకు నీ పేరు చెప్తేనే పూనకాలు వస్తాయి. గజ్జకట్టి కాలు కదిపావంటే గ్రహాలే గతులు తప్పతాయని చెప్తకుంటారు.

అలాంటి నీతో సమజోడుగా శృంగార కేళి పండించలేను అని భయంగా వుంది" అన్నాడు అందివచ్చిన అదృష్టాన్ని చేజార్చుకుంటాను అనే భయంతో.

"మనోహరుడా! మనసు పారవేసుకున్న తరువాత మాత్రమే స్త్రీలు అబలలు అవుతారు. వారి శక్తులు అంకితం చేసుకుని శూన్యులు అవుతారు.

ఈ మనసు పారవేసుకున్నాను.

ఈ శరీరాన్ని అర్పించుకుంటున్నాను.

ఆత్మను నీతో అనుసంధానం చెయ్యాలని ఉబలాట పడుతున్నాను! ప్రియుడా! ఇంత జరిగాక నా విద్యలు నీవి కావా? అనంగరంగంలో ఆత్మలు పెనవేసుకుంటున్న ఈ సుముహూర్తాలు ఒంటరిగా అనుభవించేవి కావు.

జంటగా ఆనందించేవి!

నీకు ఒక్క రాత్రిలో కామశాస్త్రం బోధించగలనని శపథం చేస్తున్నాను" అంటూ తొలి పాఠాలను ప్రారంభించింది.

ఆలింగన చుంబనాదులు నేర్పించింది!

నఖదంతక్షతాలను ఎలా చిత్రీకరించాలో అతనికి క్షణాల మీద విశదం చేసింది! బంధాలను అనుసంధించి అతనిని మైమరపు లోకాలకు తీసుకు పోయింది.

శరీరం ఒక సాధనం! ఆనందానికైనా అదే సాధనం! కైవల్యానికి అయినా అదే సాధనం!

మునులు ఎందుకు తపస్సు చేస్తారో కుంభదాసిలు అందుకే శరీరం ఒక సాధనంగా శృంగారంలో ఏకాగ్రతని సాధిస్తారు. తనువు మనసు ఒకటి చేయటమే కైవల్యం!


ఇలాంటి ఎన్నో విషయాలను అతనికి నేర్పించింది.

మూడవ ఝాము రాత్రి నడుస్తోంది.

వసంత పున్నమిలో చంద్రుడు సాక్షిగా, ఆకాశంలో చుక్కలు సాక్షిగా, దిగంబరాలయిన దిక్కులు సాక్షిగా, వసంత వనంలో తరువులు దొరువులు సాక్షిగా వారు ఒక్క లోకమై పోయినారు.

ఆమె సుకుమారి–బాగా అలసిపోయింది.

కాని అతని తమకం తీరలేదు.తన పురుషుడు రతిరాజ విద్యలో కాకలు




తీరినవాడు కావాలని తన పంతం చెల్లించాలని పట్టుదలతో వున్నదామె.

అలసట వల్ల ముఖం వాడిపోయింది.

ఆయాసం వల్ల ఊర్పులు దీర్ఘతరాలయినాయి!

చల్లని వెన్నెలకిరణాలు శరీరాన్ని చుట్టుకుంటున్నా, శీతల సమీరాలు శ్రమ నుంచి ఓదార్పనిస్తున్నా శరీరం చెమటలు క్రక్కుతూ వుంది.

నాలుగవ ఝాము ప్రవేశించటానికి మరికొద్ది సమయమే మిగిలి వుంది. ప్రాణప్రియుని ప్రేమ బంధాలలో కొన్ని జన్మల తమకాన్ని తమి తీర్చుకుందామె.

అయినా అతని ఆవేశం చల్లారలేదు.

"నా మీద 'విజృంభితం' అనే బంధాన్ని ప్రయోగించు. ప్రియతమా ప్రేయసీ ప్రియులు దాహం చల్లారని దశలో తమి తీర్చుకోవటానికి ఆ బంధాన్ని ప్రయోగించుకుంటారు.

కాని ఒక్క విషయం గుర్తు పెట్టుకో!

'విజృంభితం' అనే ఈ బంధంలో ఆడదాని శరీరం మాంసపుముద్దలా ముడుచుకుపోయి వుంటుంది.

ధాతువులు నష్టమయి దహించబడతాయి.

నాడీమండలాలు సంపుటీకరించుకుంటాయి.

ఈ సమయంలో స్త్రీ చావు బ్రతుకులు అనే సరిహద్దుల మీద విహరిస్తూ ప్రియునికి తృప్తి ఇస్తుంది.

కాని ఈ సమయంలో ఆమె మీద 'కీలిక' ప్రయోగిస్తే ప్రాణాలే పోతాయి" అని వివరించిందామె.

ప్రియుని తమి తీర్చేందుకు ప్రాణాలకు తెగించి 'విజృంభితం' అనే బంధాన్ని అందించి బిగించింది.

అతడు ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు!

ఎంతో బాధ! మరెంతో మాధుర్యం అది!

అర్థం చేసుకోలేక అరిగించుకోలేక ఆనంద పారవశ్యంలో తన్మయుడు అయ్యాడు. పరాకున పడిపోయి ముష్టి బిగించి ఆ సుకుమారి మీద 'కీలిక'ను ప్రయోగించాడు.

శరీరమంతా 'విజృంభి తం'లో మాంసపు ముద్ద అయిపోయి వుండగా ఆ సుకుమారి కీలికా ప్రయోగాన్ని తట్టుకోలేక పోయింది. అవురుమని నోరు తెరిచింది.

అంతే! మరింక ఆ రెప్పలు మూతపడలేదు.

ప్రేమ ఒక ఉద్వేగం!

కామం ఒక ఉన్మాదం! అదే తెలిసిన వారికి కైవల్యం కూడా! ప్రియుని సుఖం కోసం అతని బిగి కౌగిలిలో ప్రాణాలు అర్పించుకున్నా శృంగార శాస్త్రంలో ఆమె కథ చరితార్థమై నిలిచిపోయింది. వాత్స్యాయనుడు ఆమెను తన చరిత్రలో స్మరించాడు!

ప్రొద్దు పొడిచింది!

ఆమె దుస్థితికి చందమామ పాలిపోయాడు!

పద్మాలు రేకులు విప్పినాయి!

కాని ఆమె కన్నులు మాత్రం ముడుచుకునే వున్నాయి శాశ్వతంగా. ◆